పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-సబ్బవరం: పౌష్టిక ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని సిపిడిఓ లలిత కుమారి అన్నారు.మండలంలోని పెదగొల్లలపాలెం సెక్టర్ కొత్తూరు అంగన్ వాడి కేంద్రంలో 7వ పౌష్టికాహార వారోత్సవం భాగంగా శుక్రవారం నిర్వహించిన పోషన్ పక్వాడ కార్యక్రమములో ఆమె మాట్లాడుతూ అధిక పోషకాలు గల పౌష్టిక ఆహార పదార్థాలను గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా తీసుకుంటే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.అంగన్వాడి కార్యకర్తలు ఆ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ స్వర్ణ, మహిళా పోలీసు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవినాయుడు ను కలిసిన రాజు

విశాలాంధ్ర-సబ్బవరం: ఆంధ్ర ప్రదేశ్ క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు ని విజయవాడలో అనకాపల్లి పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు వి.బి.వి.ఎన్ఎన్ రాజు (బుచ్చిరాజు) శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడుని అభినందిస్తూ క్రీడల్లో మరింత రాష్ట్ర క్రీడాకారులను విశ్వవ్యాప్తంగా ప్రోత్సహించాలని కోరడం జరిగింది అని తెలిపారు .వీరితోపాటు దొడ్డి సూర్య ప్రకాశరావు, ఉత్తర కుమార్, హరికృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యూబా సంఘీభావ నిధి సమీకరణ...

విశాలాంధ్ర-చోడవరం: అమెరికా సామ్రాజ్యవాద తీవ్రఆంక్షలతో విలవిల లాడుతున్న సోషలిస్టు క్యూబా దేశానికి సంఘీభావంగా అఖిలభారత క్యూబా సంఘీభావ కమిటీ పిలుపులో భాగంగా చోడవరంలో శుక్రవారం క్యూబా సంఘీభావ నిధిని సమీకరించారు. ఫెడరల్ కాస్ట్రో, చిగువేరాల నాయకత్వంలో ఏర్పడిన క్యూబా దేశంపై అమెరికా వివిధ రూపాల్లో ఆంక్షలు పెట్టి దేశంలో ప్రజలకు తిండి లేకుండా చేయాలని, పసిపిల్లలకు పాలపొడి, ఆహారం, మందులు వంటి అందకుండా చేయాలనే దురుద్దేశంతో పన్నుతున్న కుట్రలకు నిరసనగా భారత దేశంలోని కార్మిక వర్గం నుంచి ఈ సంఘీభావం నిధిని వసూలు చేసి క్యూబా సంఘీభావ కమిటీ నేతృతంలో క్యూబాకు పంపడం జరుగుతుందని సిఐటియు నాయకులు తెలియజేశారు. దాన్నే భాగంగా శుక్రవారం చోడవరంలోని వివిధ కార్మికుల దగ్గర నుంచి సుమారు 5000 రూపాయలను వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, ప్రేమ్ చంద్రశేఖర్, వేపాడ సత్యనారాయణ, ఎస్వి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం. రైతుకు నష్టం

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం మండలం చమ్మచింత, వలసంపేట, నాతవరం గ్రామాలలో గురువారం సాయంత్రం కురిసిన అకాలవర్షంతో రైతు లబోదిబోమంటున్నారు. చమ్మ చింత గ్రామానికి చెందిన రైతులుకు చేతికి అందివచ్చిన అరటి పంట ఈదురు గాలులతో కూడిన వర్షం వలన నేల కొరిగింది. దీంతో రైతుకు భారీగా నష్టం వాటిల్లింది. శుక్రవారం సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రవితేజ ,నవీన్ లు దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించి పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

మంత్రి మార్నింగ్ వాకింగ్ కి విశేష స్పందన

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో శుక్రవారం వేంపాడు గ్రామంలో హెూం మంత్రి వంగలపూడి అనిత మార్నింగ్ వాక్చేస్తూ గ్రామస్తులతో ముచ్చ టించారు. ఆమె వెంట గ్రామస్తులు అడుగులో అడుగు కలిపారు. అనంతరం వేంపాడులో ఎన్టీఆర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి మంత్రి అనిత నివాళులు అర్పించారు. వాకింగ్ చేస్తూనే ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంగళ హారతితో హెూం మంత్రికి పలువురు మహిళలు స్వాగతం పలికారు. ఉదయం వాకింగ్ చేస్తూ గ్రామస్తుల సమస్యలను హెూంమంత్రి అడిగి తెలుసుకోవడంపై గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. వేంపాడులో సీసీ రోడ్డు అవసరమని గుర్తించిన హోం మంత్రి రామాలయం వీధిలో వెంటనే సీసీ రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు కొన్ని సమస్యలు నాదృష్టికి తీసుకువచ్చారని, త్రాగునీరు, డ్రైనేజీ,రోడ్లు ప్రధాన సమస్యలుగా గుర్తించామని,గ్రామాల్లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తున్నామని,15 రోజుల్లో త్రాగునీరు సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు.త్వరలో ఇంటింటికి కులాయి ఇవ్వబోతున్నామని మంత్రి అనిత చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ కళ్ళేపల్లి అప్పలరాజు ఎంపిటిసి మధు పాల్గొన్నారు.

చేతులు పరిశుభ్రత ముఖ్యం

విశాలాంధ్ర-కె కోటపాడు: వ్యాధుల నిర్మూలనకు చేతులు పరిశుభ్రత ఎంతో ముఖ్యమని స్థానిక ఐసిడిఎస్ పిఓ వి మంగతాయారు అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సింగన్న దొరపాలెం అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రతపై అవగాహన ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు ఆహారం తీసుకునే ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా శిశువులు ఆరోగ్యంగా ఇన్ఫెక్షన్కు గురవకుండా ఉంటారని అన్నారు. అనంతరం పరిశుభ్రతపై ఏపీఎం శ్రీనివాస్ మహిళలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కె చిన్న బాబు సూపర్వైజర్ సుశీల రాములమ్మ ఆదిలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు ఆందోళన

విశాలాంధ్ర -కోటవురట్ల: ముస్లింల హక్కులను వారి ఆర్థిక మూలాలను హరించే వక్ఫ్ బిల్లును తక్షణమే రద్దు చేయాలని ముస్లిం సోదరులు డిమాండ్ చేశారు. ముస్లిం సంఘ నాయకుడు షేక్ కాసిం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులంతా వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. రాజ్యాంగం మైనార్టీలకు కల్పించిన హక్కులను ఆర్థిక మూలాలను దెబ్బతీయాలనే కుట్రలో భాగంగా బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ముస్లింలకు వ్యతిరేకంగా వర్క్ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు. పార్లమెంట్లో వక్ఫ్ సవరణ బిల్లును అనేకమంది వ్యతిరేకించినప్పటికీ దొడ్డిదారిలో బిల్లును ఆమోదింప చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ముస్లింలకు వ్యతిరేకంగా పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును రాష్ట్రంలో అమలు చేయకుండా తిరిగి కేంద్రానికి పంపించాలన్నారు. అనేక రాష్ట్రాల ప్రతినిధులు ఆయా రాష్ట్రాల్లో ఈ బిల్లును అమలు చేయమని ఇప్పటికే స్పష్టం చేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముస్లింల సంక్షేమాన్ని అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాష్ట్రంలో వక్ఫ్ బిల్లును అమలు చెయ్యమని స్పష్టమైన హామీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

విశాఖ, గాజువాక తరహా పాయకరావుపేట అభివృద్ధి

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-పాయకరావుపేట: రాబోయే పదేళ్లలో విశాఖ, గాజువాక తరహాలో పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి చెందనుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట పంచాయితీరాజ్ అతిథిగృహంలో నియోజకవర్గంలో జరిగే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పలు శాఖల అధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. సమీక్షలో వివిధ అంశాలపై చర్చించి, అధికారులకు పలు సూచినలు అందజేశారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలోనే పాయకరావుపేట నియోజకవర్గంలో వనరులు ఎక్కువ ఉన్నాయన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో బల్క్ డ్రగ్, స్టీల్ ప్లాంట్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. బల్క్ డ్రగ్ ప్రాజెక్టు పూర్తయితే రూ.11 వేల కోట్లు పెట్టుబడులు వస్తాయన్నారు. నియోజకవర్గంలో వస్తున్న పరిశ్రమలతో నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో మరలా జీరో నుండి అభివృద్ధి ప్రారంభిం చాల్సిన పరిస్థితి ఉందన్నారు. 2014 నుండి 2019 వరకు తాను ఎమ్మెల్యేగా రూ.1500 కోట్లతోన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న పోలవరం పనులు త్వరలోనే పూర్తి కానున్నట్లు మంత్రి అనిత తెలిపారు. 2047 విజన్ కు అనుగుణంగా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. నియోజకవర్గంలో అతి త్వరలోనే ఇంటింటికి కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తామని మంత్రి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గణేష్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభించిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర -మునగపాక: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అన్నారు.మునగపాక మెయిన్ రోడ్డులో గణేష్ బెస్ట్ మార్కెట్ వద్ద గణేష్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శుక్రవారం బొడ్డేడ ప్రసాద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టెక్కలి పరశు రామ్,దాడి సాంబశివ,ఆడారి కాశీబాబు,ఆడారి లక్ష్మణరావు, మారిశెట్టి అప్పారావు,బూడిద శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర-మునగపాక: భారతమాత ముద్దుబిడ్డ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ తెలిపారు.స్థానిక బొడ్డేడ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన తెలిపారు.అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితం అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. సమాజంలో అంటరానితనం లేకుండా ఉండడానికి కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,అటువంటి మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకున్నారని అన్నారు. కులం,మతం బేధాలు లేకుండా ఆడ,మగ తేడా లేకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించడం ముఖ్యమని నమ్మిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఆడపిల్లలకు విద్య చాలా అవసరమని, ఆర్థిక అసమా నతల్లో తేడాలు లేకుండా ఎదగాలంటే చిన్నతనం నుండే చదువు ప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మద్దాల వీరు నాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్ రావు, మాజీ ఎంపిటిసి రాజాన బుజ్జి,ఆడారి రాంబాబు, ఆడారి లక్ష్మణరావు,మళ్ల వేణుబాబు పాల్గొన్నారు.

జ్యోతిబా పూలే సామాజికంగా వెనుకబడిన వర్గాల నాయకుడు

ఇంచార్జ్ కలెక్టర్ జాహ్నవి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: మహాత్మా జ్యోతిబా పూలే సమాజంలో సామాజికంగా వెనుకబడిన వర్గాలకు నాయకుడని, పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలి, దేశానికి ఆదర్శంగా నిలవాలన్నదే ఆయన ఆకాంక్షని ఆ ఆకాంక్షకు అనుగుణంగా నేటి యువత దేశాన్ని ముందుకు నడిపించాలని ఇంచార్జ్ కలెక్టర్ ఎం.జాహ్నవి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక గుండాల జంక్షన్ వద్ద ఉన్న ఎస్.ఆర్. శంకరన్ మీటింగు కాంప్లెక్స్ నందు వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ. మహాత్మా జ్యోతిబా పూలే దూరదృష్టి గల వ్యక్తి అని, ఆయన ఏ ఒక్క వర్గానికో చెందినవాడు కాదని అన్నారు. జనాభాలో సగభాగం గల స్త్రీలకు విద్య అందించాలని, వారికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని 1848 సంవత్సరంలోనే మహిళలకొరకు ప్రత్యేక పాఠశాలను స్థాపించిన గొప్పవ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని, రాత్రిబడిని, నిరాశ్రయలైన వితంతువులకు ఆశ్రమం, బాలహత్య ప్రతిబంధక్ గృహం స్థాపించి వితంతువులకూ, గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారని తెలిపారు. పూలే తో పాటు ఆయన ఆశయాల సాధనలో పూలే భార్య సావిత్రి బాయి పూలే కూడా ఎన్నో బాధలు అనుభవించారన్నారు. ప్రస్తుతం సమాజంలో 20నుండి 30 శాతం నిరక్షరాస్యత ఉందని, మహాత్మా జ్యోతిబా పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు చదువుకోవాలని చదువుతోనే వ్యక్తిగత, సామాజిక మార్పులు వస్తాయని, సంస్కరణలు సాధ్యమని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ చదువు కున్న కారణంగానే రాజ్యాంగ పరిషత్ చైర్మన్ కాగలిగారని, కులం వలన కాదన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ. పూలే ఆశయ సాధనలో భాగంగా పేదరికం లేని సమాజం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పి-4 పథకాన్ని ఉగాధి పండుగ రోజు ప్రారంభించి అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా సమాజంలో అత్యంత దిగువస్థాయి వారిని గుర్తించి వారికి ఉపాధి, వార్షికాదాయం పెంచి అభివృద్ధి చేయడం జరుగుతుం దన్నారు. ఈ పథకం ఫలితాలు భవిష్యత్తులో కనిపిసా యని, ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసి దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలిపారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం , సాధికారత అధికారిణి కె.రాజేశ్వరి మాట్లాడుతూ .మహాత్మా జ్యోతిబా పూలే జీవిత విశేషాలను తెలియ జేసారు. ఆయన ఆశయాల సాధనస్ఫూర్తిగా ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని, స్వయం ఉపాధికి ఋణాల మంజూరు, ఆదరణ పనిముట్లు పంపిణీ, స్కాలర్ షిప్ పంపిణీ పథకాలు , మెగా డిఎస్సికి ఉచిత కోచింగు అందించడం జరిగిందని, ఆన్లైన్ ఉచిత కోచింగు అందించుటకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని, వసతిగృహాలు మరమ్మ తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గవర కార్పొరేషను చైర్మన్ మళ్ల సురేంద్ర,దూళి రంగ నాయకులు, బొడ్డాడ శ్రీనివాసరావు, బొట్ట చిన్నియాదవ్, బూసిరాజు మహాత్మా జ్యోతిబా పూలే జీవిత విశేషాలు, వారి జీవిత పోరాటాల గూర్చి ప్రసంగించారు. కార్యక్రమంలో చివరగా 400 లబ్దిదారులకు మంజూరైన ఎనిమిది కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును లబ్దిదారులకు అందజేసారు. కార్యక్రమంలో అనకాపల్లి బిసి వసతిగృహ విద్యార్థినులు, లండకృష్ణ కళాకారుల బృందం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పూలే భావితరాల స్ఫూర్తి ప్రదాత

విశాలాంధ్ర-పరవాడ: సామాజిక విప్లవకారుడు జ్యోతీరావు పూలే భావితరాల స్ఫూర్తి ప్రదాత అని సీపీఎం జిల్లా కార్యధర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం పరవాడ సంతబయలు వద్ద పూలే చిత్రపటానికి కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూళన, మహిళోద్దరణకు జ్యోతీరావు పూలే ఎనలేని కృషి చేసారన్నారు. భారత దేశంలో అక్షరజ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవ కారుడు ఆయనే అన్నారు. భార్య సావిత్రిబాయికి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతీరావు పూలేకే దక్కిందన్నారు. నేటి యువత పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సీఐటీయు నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, చీపురుపల్లి రమణమ్మ, బలిరెడ్డి సూరప్పారావు, గొర్లి శ్రీనివాసరావు, బి.అప్పలరాజు, కె.లక్ష్మి, కె.మాణిక్యం, వెంకట్రావు, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చీడికడలో పూలే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చీడికాడ: మండలంలో జైతవరం గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు సచివా లయం ఉద్యోగస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘసంస్కర్ణకర్త సామాజికవేత్త స్త్రీ విద్య కోసం ఎంతో పాటు పద్దారని సమాజంలో అస్పృశ్యత నివారణ కొరకు ఎంతో కృషి చేశారన్నారు ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ రాజకీయ చరిత్రలో యాభై సంవత్సరాలు పార్లమెంట్లు ఏలిన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వీరిద్దరూ కూడా మహాత్మ జ్యోతిరావు పూలే ఆశ యాలకు అనుగుణంగా నడిచారని అన్నారు మనందరం అయన బాటలో నడవాలన్నారు ఈకార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ అప్పన్న రమణబాబు మహిళా పోలీస్ బెహరా సుధారాణి వైద్య సిబ్బంది అంగన్వాడీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు .ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. నిమ్న జాతులను విద్యకు దూరంగా ఉంచిన రోజులలో తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి దళితవాడలో పర్యటించి విద్యను అందించిన మహెూన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు సమాజంలో కులపరమైన వివక్షతను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహాత్మునిగా అభివర్ణించారు లింగరాజుపాలెం గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల విద్యాలయంలో పూలే జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఆయన సేవలను ప్రిన్సిపల్ లక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయుల గారా ప్రకాష్, ఎన్జీవో ప్రతినిధి లోవరాజు తదితరులు పాల్గొన్నారు

లింగంపేటలో ఉపాధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర- గొలుగొండ: గొలుగొండ మండలం లింగంపేట పంచాయతీలో శుక్రవారం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మరిసా వెంకటరమణ ఉపాధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 395 జాబ్ కార్డులు ఉన్నాయని, ఈ ఏడాది అన్ని జాబ్ కార్డులు ద్వారా వంద రోజులు పని దినాలు పూర్తి అయ్యేటట్లుగా సభ్యులను సిద్ధం చేస్తామన్నారు. ప్రస్తుతం కండిత కందకాలు, ఫారం ఫాండ్స్ పనులను ప్రారంభించమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గోలకొండ శ్రీకాంత్, ఎంపీటీసీ గొంతిన మహాలక్ష్మి, ఉప సర్పంచ్ లంక సత్యనారాయణ , టిడిపిపార్టీ నాయకులు మరిసా దేవుడు, తోకల బాబ్జి,గొంతిన తాతాజీ, ముచ్చకర్ల నర్సింగరావు, సంధిపర్తి వెంకు నాయుడు, అగ్రహారపు రత్నం, మిడతన సత్యనారాయణ, విఆర్పి మండపాక వెంకటరమణ, అగ్రహారపు శ్రీనివాసరావు పలువురు ఉపాధి పని కూలీలు పాల్గొన్నారు.

మాడుగుల వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు



విశాలాంధ్ర-మాడుగుల : మాడుగుల వాసవి క్లబ్, వనిత క్లబ్ నూతన కార్యవర్గం శుక్రవారం ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ అధ్యక్షుడుగా కోట్యాడ రమేష్, కార్య దర్శిగా కోట్యాడ దేముళ్లు, కోశాధికారిగా జాగాని కామేష్, 10మంది కార్యవర్గ సభ్యులను ఏర్పాటు చేశారు. వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా పుట్టా రాధిక, కార్యదర్శిగా శ్రీనాదు ఉమా, కోశాధికారిగా బత్తుల అరుణ, 5 గురు మహిళలు కార్యవర్గ సభ్యులు గా నియమితులు అయ్యారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ 216 ఏ ముఖ్య అతిధి గా వై.నర్సింగరావు, జిల్లా గవర్నర్ కె. పార్వతి (పూర్ణిమ), కాబినిట్ ట్రెజరర్ వి. రత్నవాలి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఓఆర్డినేటర్ శ్రీనాదు శ్రీనివాసరావు, నఆర్సీ పుట్టా నానాజీ, జిల్లా ఆఫీసర్ పుట్టా మోహనరావు, జోన్ చైర్మన్ పుట్టా మాధవి, మాడుగుల వాసవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు చట్ట సభల్లో 52 శాతం రిజర్వేషన్ కల్పించారు

విశాలాంధ్ర-అనకాపల్లి: బీసీలకు చట్ట సభలలో 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ, బీసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో బీసీ సమరభేరి నిర్వహించారు. దీక్షా శిబిరంలో బహుజన వర్గాల విద్యాప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలేచిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జిల్లా ఇన్చార్జ్ నూదికొండ మాణిక్యాలరావు, బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ కోన లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బహుజన సమాజ్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ కరణం తిరుపతిరావు మాట్లాడుతూ. బిసి కులాల నిజమైన అభివృద్ధి కోసం సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి కోసం బీసీ కుల జన గణన జరిగి తీరాలని బీసీ కులాల ప్రజలపై జరుగుతున్న దాడుల నిరోధానికి బీసీ కులాలకు రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు బొట్టా నాగరాజు మాట్లాడుతూ. బీసీ కులాలకు చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ కులాల ప్రజలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ కులాలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం సూపరిండెంట్ కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం సీనియర్ నేత కోరిబిల్లి శంకరరావు, బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ ఎస్.వి.వి. రామచంద్రరావు, సమన్వయ కమిటీ ముఖ్య నాయకులు వాయిబోయిన శేఖర్ యాదవ్, సత్యనారాయణ, మత్తుర్తి సూరిబాబు, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నకోట చెన్నమూర్తి, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జిల్లాలోని పలు నియోజకవర్గాలకు చెందిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకుడు కొణతాల హరినాథ్ బాబు, అనకాపల్లి, విశాఖ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుర్రంపల్లి వెంకట్రావు, కార్మికులు జగ్గారావు, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

గ్లాండ్ ఫార్మాలో కార్మికుడు మృతి

విశాలాంధ్ర-పరవాడ: పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లోని గ్లాండ్ ఫార్మా కంపెనీలో శుక్రవారం కార్మికుడు మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి దరి తుంపాల గ్రామానికి చెందిన భవిరిశెట్టి నాగేశ్వరరావు (52) గత మూడేళ్లుగా కంపెనీలో కాంట్రాక్టర్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. అయితే ఉదయం 11 గంటల సమయంలో కంపెనీలో క్లీనింగ్ మిషన్ తో ఫ్లోర్ క్లీనింగ్ చేస్తుండగా ఒకసారిగా అస్వస్థకు గురై కుప్పకూలిపోయాడు. దీంతో గమనించిన కంపెనీ యాజమాన్యం హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా విషయం తెలుసుకున్న ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, వైఎస్ఆర్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు తదితరులు కంపెనీ వద్దకు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఫార్మాసిటీ లోని కంపెనీ యాజమాన్యాలు సరైన భద్రత ప్రమాణాలు పాటించకపోవడంవల్లనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రమాదంపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల తనిఖీ అధికారులు, పీసీబీ, పోలీస్ శాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపించి సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరి వెంట సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, నాయకులు టి.మల్లేశ్వరరావు, కె.కృష్ణ తదితరులు ఉన్నారు.

ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అచ్యుతాపురం : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు పూలేకు పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర అసెంబ్లీ పూలే దంపతులు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయిపూలేలకు భారతరత్న ఇవ్వాలని అన్ని పార్టీలు అంగీకారంతో ఏకగ్రీవ తీర్మానం చేసిందని అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అసెంబ్లీలో ఆ దంపతులకు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు బొడ్డే రామకుమార్ , డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె సోమునాయుడు , ఉపాధ్యాయినిలు నీరజ , అప్పియమ్మ తదితరులు పాల్గొన్నారు .

కోరుకొండ నాయుడు కుటుంబ సభ్యులను బిజెపి నేతలు పరామర్శ

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని బాటజంగాలపాలెం గ్రామంలో ఈ నెల 10న గుండె పోటుతో కోరుకొండ నాయుడు మృతి చెందారు. ఆ విషయం తెలుసుకొని గ్రామ సర్పంచ్ పడాల వెంకటరమణ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వరరావు జిల్లా ఇంచార్జి చిట్టిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు వనం సత్యనారాయణ,మండల అధ్యక్షులు గొంప నరసింగరావు, కూటమి నాయకులు ,గ్రామ పెద్దల తో కలసి ఆయన స్వగ్రామానికి శుక్రవారం వెళ్లి మృతి చెందిన కోరుకొండ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఆ కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు .వారికి అండగా ఉంటామని వనం సత్యనారాయణ అన్నారు. ఆయనను పరామర్శించిన వారిలో ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, వార్డ్ మెంబెర్స్ గొర్లి నూకరాజు, బలిరెడ్డి నూకరాజు. నాగులాపల్లి కోటిలింగం, కార్యదర్శి గొర్లి దేముడుబాబు , దాసరి సలమారి , కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అట్టడుగు వర్గాల చైతన్య స్ఫూర్తి... మహాత్మా జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-కశింకోట : అట్టడుగు వర్గాల చైతన్య స్ఫూర్తి జ్యోతిరావు పూలే అని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పెదపాటి కళ్యాణి పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్,ఉత్తరాంధ్ర ఇన్చార్జి పెదపాటి కళ్యాణి ఆధ్వర్యం లో కశింకోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కళ్యాణి మాట్లాడుతూ సంఘ వ్యవస్థాపకులు కృష్ణయ్య ఆశీస్సులతో రాష్ట్ర అధ్యక్షులు వై . నాగేశ్వరరావు రాష్ట్ర ఇంచార్జి మహిళా అధ్యక్షురాలు యలగల నూకాలమ్మ యాదవ్ ఆదేశలతో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే జన్మదినాన్ని నేడు మీ బాలికల సమక్షంలో జరుపుకుంటున్నామన్నారు. అంటారనితనం, కులవివక్షతకు సమాధికట్టాలని పిడికిలి బిగించిన పోరాట యోధుడు జ్యోతిరావు పూలే అన్నారు. 1873 లో సత్యశోదక్ సమాజ్ ను ఏర్పాటు చేసిన దార్శనికుడు ఆయన అని కళ్యాణి తెలిపారు. 1848 లో పూణేలో బాలికలకోసం తొలి పాఠశాలను ఏర్పాటు చేసి బాలిక విద్యకు పునాది వేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు. తన భార్య సావిత్రి భాయ్ పూలే ను చదివించి ఆమెను మన తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా చేసిన మహోన్నత వ్యక్తి ఆయన అన్నారు. ఆయన ఆలోచనలు,ఆశయాలు, ఆచరణలే మార్గదర్శకంగా చేసుకొని మరెందరో ప్రజా నాయకులయ్యారని వారూ మనకు ఆదర్శప్రాయులు గా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి, రాష్ట్ర యువజన కార్యదర్శి చింతకాయల కొర్లయ్య, అనకాపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లల శంకర్ రావు,జిల్లా నాయకులు సింహా శ్రీనివాస్, మొల్లి రమణ,పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యయనీ, ఉపాధ్యాయేతర సిబ్బంది,బిసి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

దళితులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు ఎక్కడ?

జడ్పీటీసి లంకా సూర్యనారాయణ

విశాలాంధ్ర-పాయకరావుపేట : గత వైసిపి ప్రభుత్వంలో దళితులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు జరిగితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు జరగటం లేదని వైసీపీ నాయకులు, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ ఆరోపించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో దళిత నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లంకా సూర్యనారాయణ మాట్లాడుతూ సంపద సృష్టిస్తానని, ప్రజలపై ఎటువంటి భారం మోపనని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలపై భరించలేని భారాన్ని మోపుతుందని విమర్శించారు. దళితులకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్తు ఇచ్చేవారని, ప్రస్తుతం 200 కన్న ఒక్క యూనిట్ పెరిగితే, మొత్తం యూనిట్లకు బిల్లు వస్తుందని తెలిపారు. వాస్తవానికి 200 యూనిట్లు మినహాయించి, మిగిలిన యూనిట్లకు బిల్లు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో రెక్కాడితే కానీ డొక్కాడని దళితులు విద్యుత్ బిల్లులు చెల్లించలేకపోతున్నారని వాపోయారు. బిల్లు చెల్లించాలని నోటీస్ ఇచ్చిన మరుక్షణమే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ నాయకులు బిల్లులు చెల్లించక పోయిన వారి విద్యుత్ కనెక్షన్ తొలగించడం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి కన్నా పరిపాలన బ్రహ్మాండంగా చేస్తావని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు, అంతకుమించి పరిపాలన చేయవలసిన అవసరం లేదని జగన్మోహన్ రెడ్డి లాగా పరిపాలన చేస్తే చాలని హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో బాదుడే బాదుడు అని వీధుల్లో తిరిగిన కూటమి పార్టీల నాయకులకు, ప్రస్తుతం డబుల్ బాదుడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పెంచిన విద్యుత్, గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, పెంచిన ధరలతో వచ్చిన విద్యుత్ బిల్లులను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోడపాటి గోవింద్, ఎంపీటీసీలు గారా చక్రవర్తి, పులగల రాంబాబు, మాజీ ఎంపీటీసీ దండా లోవరాజు, కాకాడ కృష్ణ, నందికాళ్ల అప్పారావు, తెరపల్లి చంటిబాబు, చేపల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

సూరపురాజు చెరువులో అక్రమంగా చెట్లు నరికివేత

పట్టించుకోని ఇరిగేషన్,రెవెన్యూ యంత్రాంగం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని గొటివాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 16 లోగల సూరపురాజు చెరువు గర్భంలో చెట్లను అక్రమంగా సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఆయుకట్టు రైతులకు, సాగునీటి సంఘం పాలకవర్గం సభ్యులకు తెలియకుండా నరికి వేయించారని సాగునీటి సంఘం డైరెక్టర్లు లగిశెట్టి సోమనాయుడు, లగిశెట్టి బంగారయ్య, ఉపసర్పంచ్ గొలజాన దుర్గాప్రసాద్, ఇరోతి రామారావు,బొండా కళ్యాణ రాజ్ లు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం చెరువు గర్భంలోని చెట్ల నరికివేతపై సంఘటన స్థలంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొటివాడ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 16 లో సూరపురాజు చెరువు 42 ఎకరాల 32 సెంట్లు ఉందని, ఆ ప్రభుత్వ భూమిలో నేరేడు చెట్లు, నీలగిరి చెట్లు సాగునీటి సంఘం అధ్యక్షులు ఎవరితో చెప్పకుండా విక్రయించి చెట్లను నరికించారని ఆరోపించారు. సూరపురాజు చెరువు సరిహద్దులను గుర్తించి చెరువు గర్భంలో చెట్లను నరికిన వారిపై ఎపి వాల్టా యాక్ట్ 2002, ఈజ్ మెంట్ యాక్ట్ ప్రసారం ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లక్షలు విలువైన కలపను అక్రమంగా అమ్మి వేయడంపై సాగునీటి సంఘం అధ్యక్షుడు తమకు తెలియకుండా ఎలా అమ్మివేసారని ప్రశ్నించారు. తక్షణమే ఇరిగేషన్, రెవెన్యూ, అటవీశాఖ అధికారులు ఈ విషయమై తగు దర్యాప్తు చేసి అక్రమంగా చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఇరిగేషన్ సిబ్బంది శివ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఉన్నత అధికారులకు నివేదిక త్వరలో పంపిస్తామని తెలిపారు. ఈ విషయమై గొట్టివాడ వీఆర్వో కౌసల్యారాయ్ ను వివరణ కోరగా ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 16 , ప్రైవేటు భూమి సర్వే నెంబర్ 13 లు అక్కడ కలసి ఉండడంతో ప్రభుత్వ భూమిలో చెట్లు నరికేశారని దీనిపై తాము తాసిల్దార్ కు నివేదిక సమర్పించి, తాసిల్దార్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ విషయమై సాగునీటి సంఘం అధ్యక్షుడు సాలాపు సూరిబాబును వివరణ కోరగా తాము 2016లో సాగునీటి సంఘం అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అధికారుల సమక్షంలో రెండు లక్షల 50 వేలకు సూరపురాజు చెరువు గర్భంలో చెట్లను వేలం వేయడం జరిగిందని, అయితే ఆరోజు ఒక వ్యక్తి కోర్టుకు వెళ్లి స్టేటస్కో ఆర్డర్ తీసుకురావడంతో వేలంపాట ఆగిందని, అయితే ఆ డబ్బును అప్పుడే సాగునీటి సంఘం ప్రభుత్వ అకౌంట్లో జమ చేయడం జరిగిందని, అయితే ఇటీవల కోర్టు స్టేటస్కో ఆర్డర్ ను డిస్మిస్ చేయడంతో ప్రస్తుతం వేలం పాట ఖరారయిన వ్యక్తే చెట్లను నరకడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరోతి అచ్చం నాయుడు, లగిశెట్టి పెదఅప్పారావు, శ్రీను, ఇరోతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షిక (ఫేర్వెల్) ఉత్సవాలు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం (యాన్యువల్ డే) వార్షిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. కిరణ్ కుమార్, చోడవరం సబ్ ఇన్స్పెక్టర్ నాగ కార్తీక్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మ పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులు బాలికల కోసం నిర్మించిన టాయిలెట్స్ శ్రీనివాస్ గుప్తా, గౌరీ శంకర్ మాస్టారు, దేవుడు మాస్టారు ద్వారా ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు ఎస్ఎన్ ఎస్ రాజు ద్వారా ప్రారంభించవలసి ఉండగా అనివార్య కారణాల చేత హాజరు కాలేకపోయినా కళాశాలకు సందేశం అందజేశారు. కళాశాల అభివృద్ధి కొరకు వాటి ఉన్నత కు ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కొరకు చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించి విద్యార్థులు దీని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఎస్సై నాగ కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల కష్టాల్ని గుర్తుకు తెచ్చుకొని కష్టపడి చదివిన యెడల ఉన్నత స్థానానికి చేరుకోవచ్చన్నారు.వారి జీవితంలో ఐదు ఉద్యోగాలు పొందినట్టు , మీరు కూడా విద్యార్థులుగా ఉన్నత స్థానానికి ఎదగాలని తెలియజేశారు. అన్యువల్ డే సందర్భంగా తృతీయ సంవత్సరం చదువుతున్న 6 గ్రూపులు విద్యార్థులకు ఉత్తమ సిజిపి గ్రేడ్ సాధించిన మొదటి ,ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు , సర్టిఫికెట్ ప్రధానం చేశారు.

గ్రామస్థాయి నుండి బీజేపీని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-కే.కోటపాడు : బిజెపిని గ్రామస్థాయి నుండి బలమైన శక్తిగా తయారు చేయటానికి క్రియాశీల సభ్యులు పని చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్‌లో ఉన్న కళ్యాణ మండపంలో మండల బిజెపి అధ్యక్షురాలు పైలా అమ్మాజీ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి క్రియాశీల సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ద్వారపు రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి బలమైన శక్తిగా ఎదగడానికి క్రమశిక్షణ గల నాయకులు, కార్యకర్తల కృషి ఎంతో ఉందని అన్నారు. దేశ చరిత్రలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ప్రధాని నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకుని ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో బిజెపి కార్యకర్తలు భాగస్వామ్యులు అవ్వాలన్నారు. రానున్న రోజుల్లో ప్రతి మారుమూల గ్రామాల్లో బిజెపి జెండాలు రెపరెప లాడాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నాయకులు ఈర్లే శ్రీరామ్మూర్తి, చిట్టిబాబు, ఈశ్వర ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు చల్లా సత్యనారాయణమూర్తి ఇమంది సన్యాసిరావు శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగిసిన గోవాడ సుగర్స్ క్రషింగ్

లక్ష్యాన్ని చేరుకోలేక చెరుకు గానుగాట

భారీగా పడిపోయిన రికవరీ... లక్షకు లక్ష అవాంతరాలు

విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్రంలోని చక్కెర మిల్లులన్నింటిలో అగ్రస్థానం పొంది, సహకార రంగంలో నడుస్తున్న ది.చోడవరం కోఆపరేటివ్ సుగర్స్ (గోవాడ)లో 2024-25 క్రషింగ్ సీజన్ ఈనెల 10 రాత్రి తో ముగించినట్లు అధికార వర్గాలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ ఏడాది జనవరి 21న రెగ్యులర్ క్రషింగ్ ప్రారంభించి, అనేక అవాంతరాలతో పలుమార్లు నిలుస్తూ, చెరకు గానుగాట కొనసాగింది. గానుగా ట ముగిసేసరికి 1,08,758.204 మెట్రిక్ టన్నుల చెరకు గానుగాడగా 52,477 క్వింటాళ్ల పంచదార ఉత్పత్తి కాగా, కో జనరేషన్ ద్వారా 58,100 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1,70,601.054 మెట్రిక్ టన్నుల చెరకు గానుగాడగా, 9.02 శాతం రికవరీతో 1,46,309 క్వింటాళ్ల పంచదార, కో జనరేషన్ ద్వారా 19,04,300 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేశారు. ఈ ఏడాది క్రషింగ్ సీజన్ ఆలస్యంగా మొదలవడంతో పంచదార రికవరీ గణనీయంగా తగ్గిపోయింది. క్రషింగ్ కు చెరుకు, బాయిలర్ కు తగినంత బేగాస్ లేకపోవడంతో గానుగాట తరచూ నిలుపి వేస్తుండటం తో రికవరీ లేక, కర్మాగారం తో బాటు చెరుకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. కాటాల నుండి చెరుకు తీసుకువచ్చే లారీలు లేకపోవడంతో సకాలంలో గానుగాటకు చెరుకు అందలేదు. లక్ష అవాంతరాలు ఎదురైనప్పటికీ ఈ ఏడాది చెరుకుగాను గాట లక్ష టన్నులు పైగా ఆడగలిగింది. ఈ ఏడాది క్రషింగ్ కు సహకరించిన చెరకు రైతులు, కార్మికులకు మేనేజ్మెంట్ ధన్యవాదాలు తెలియజేశారు.

కేజే.పురంలో పౌష్టికాహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల మండలం కేజే.పురం అంగన్వాడి సెంటర్ -2లో సిడిపిఓ సిహెచ్.శ్రీదేవి ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. చిరుధాన్యాలపై గర్భిణీలకు చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 8 నుండి మే 22 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిడిపిఓ శ్రీదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఈశ్వరమ్మ, అంగన్వాడీ టీచర్స్ పి.చంద్ర, తులసి మహాలక్ష్మి, సూర్యకళ, ధనలక్ష్మి, వెంకటలక్ష్మి, ఎం.వెంకటలక్ష్మి, నాగలక్ష్మి గ్రామస్తులు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

గండి రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పైడివాడ వైసిపి నాయకులు

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని మొగలిపురం గ్రామంలో పెందుర్తి నియోజవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు గండి రవికుమార్ ని ఆయన కార్యాలయంలో శుక్రవారం పైడివాడ గ్రామ సర్పంచ్ పడ్డాది అప్పలరాజు ఆధ్వర్యలలో గ్రామ వైసిపి నాయకులు అందరూ నూతనంగా ఎన్నికైన పైడివాడ గ్రామ ఉప సర్పంచ్ సూరిబాబు , అలాగే మాజీ ఉప సర్పంచ్ కొండబాబు పైడివాడ గ్రామ వైసిపి నాయకులు అందరూ కలిసి వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం గండి రవికుమార్ మాట్లాడుతూ పైడివాడ గ్రామంలో అందరూ కలిసిగట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడి పంచాయతీ లో అన్ని సమసయ్యలు ను ఒక్కక్కటిగా పూర్తి చేసుకొని ప్రజలు మన్నలను పొంది రాబోవు రోజులలో మీ గ్రామంలో వైస్సార్సీపీ బలోపేతం చేసే విధంగా పని చేయాలని సూచించారు.

భూ సమస్యలను వివాదరహితంగా పరిష్కరించుకోవాలి

విశాలాంధ్ర-నాతవరం : నాతవరం మండలంలో ఉన్న భూ సమస్యలు వివాదరహితంగా పరిష్కరించు కోవాలని తహశీల్దార్ తెలిపారు. శుక్రవారం నాతవరం ఎంపీడీవో కార్యాలయం నందు పిజిఆర్ఎస్ ఫిర్యాదుదారులతో సమావేశమై మాట్లాడారు.

సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

విశాలాంధ్ర-పరవాడ : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. జీవీఎంసీ పరిధి దేశపాత్రునిపాలెం, లంకెలపాలెం గ్రామాల్లో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే పంచకర్ల జ్యోతిరావు పూలేకు నివాళులర్పించారు. అక్కడ నుంచి అధికారులతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. దేశపాత్రునిపాలెం, సాయినగర్ కాలనీ, జాజులవానిపాలెం ప్రాంతాల్లో చెరువులను పరిశీలించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మధ్యాహ్నం లంకెలపాలెం ప్రాంతంలో పర్యటించి సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఏఒక్కరూ సమస్యలతో బాధపడ కూడదన్న ఉద్దేశంతోనే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నా మన్నారు. ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ వినతులపై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల ప్రసాద్, జోన్6 జోనల్ కమీషనర్ రామసత్యశేషాద్రి, తహశీల్దారు అంబేద్కర్, నాయకులు బొద్దపు శ్రీనివాసరావు, బుగిడి రామగోవిందరావు, వియ్యపు చిన్న, కరణం నర్సింగరావు, జీవీఎంసీ అదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.